తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org

**వరంగల్ - ఆదిలాబాద్**
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

మంగళవారం
7 అక్టోబర్ 2025
పేజీలు : 08



# స్థానిక సంస్థల ఎన్నికలకు ముమ్మర కసరత్తు




## పోటీ అభ్యర్థులపై ఫోకస్ పెడుతున్న ప్రధాన పార్టీలు

- **కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్న బడా లీడర్లు**
- **రిజర్వేషన్లపై సందిగ్ధత ఉన్నా గెలుపు గుర్రాల కోసం అన్వేషణ**
- **ఏర్పాట్ల కోసం అప్రమవుతున్న అధికార యంత్రాంగం**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అధికార యంత్రాంగం అన్ని విధాలా సిద్ధం చేస్తుండగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు పోటీ చేసే బలమైన అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు మొదలు పెట్టారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ లపై ఫోకస్ పెట్టిన నేతలు గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కీలకం కావడంతో గెలిచే అభ్యర్థులను జల్లెడ పడుతున్నారు. జిల్లాలో పోటీ చేసే స్థానాల రిజర్వేషన్ ను బట్టి గ్రామంలో పలుకుబడి ఉండి ప్రజల మద్దతు ఉన్న వారిని పోటీకి దించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కీలకం కావడంతో రెండు పార్టీల నేతలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో బీజేపీ చాలా వెనుకబడి పోతుంది. ఎన్నికలు వచ్చినపుడే నిద్ర లేచినట్లు వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గ ముఖ్యనేతలు దీంతో ఈ ప్రాంతంలో బీజేపీ అంచెలంచెలుగా పట్టుకోల్పోతుందనే చెప్పాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రం ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని గ్రామాల్లో బలంగా ఉండి ఏ పార్టీలో లేకుండా తటస్థంగా ఉన్న వారిని తమ పార్టీలోకి తీసుకువచ్చి పోటీ చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కు ఇంకా రెండు రోజులే ఉండగా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే కోడ్ అమలు చేస్తున్న అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీల నేతలంతా కసరత్తు మొదలు పెట్టారు. ఈ ఎన్నికలు రెండు పార్టీలకు కీలకంగా మారాయి.

### పట్టు సాధించే దిశగా కదులుతున్న కాంగ్రెస్

పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై ప్రధానంగా ఫోకస్ పెట్టారు. గ్రామాలు, మండలాల్లో రిజర్వేషన్లకు అనుగుణంగా బలమైన సామాజిక వర్గాల నేతలను, ఓటు బ్యాంకు కలిగి ఉన్న నేతలను గుర్తించి బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామ, మండల వారీగా గెలిచే అభ్యర్థులను ఎంపిక చేయడంతో పాటు ఇతర పార్టీలో ఉన్న బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో కీలకమైన మండల పరిషత్, జడ్పీ పీఠాలపై నజర్ పెట్టి గెలిచే వారికి అవకాశం ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధం అవుతున్నారు. గ్రామాల్లో గెలుపు గుర్రాల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో మెజార్టీ జడ్పీటీసీలను గెలిపించుకొని జడ్పీ చైర్మన్ పదవులను చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ నేతలు పావులు కదుపుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కలిసి వచ్చే అవకాశం ఉండటంతో అభ్యర్థుల ఎంపిక కోసం మండలాల వారిగా నేతల బల బలాలను అంచనా వేస్తున్నారు. ఎక్కడ అసమ్మతి తలెత్తకుండా సమన్వయంతో ఎంపిక చేసిన మిగతా 7లో..



## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**మంగపేట అక్టోబర్ 06(జనంసాక్షి) :** 108 అంబులెన్స్ వాహనంలోనే మహిళ ప్రసవించిన ఘటన మంగపేట మండలంలోనీ కమలాపురంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కమలాపురం ఒరిస్సా కాలనీకి చెందిన పున్నమ్మకు తెల్లవారుజామున సుమారు 4గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు అధికంగా రావడం బంధువులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. మిగతా 7లో..

## ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- **సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికలపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు, నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, వారి అర్హతలు, పరిశీలన, గుర్తుల కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు రాకుండా ఏర్పాట్లు చేయడం లాంటి అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే తెలుసుకోవాలని, లేనట్లయితే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికల ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 6 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగేలా నోడల్ అధికారులు ప్రణాళిక బద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసిఎంపిటిసి, జెడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల నిమిత్తం జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అన్నారు. ఓటర్ల జాబితా ప్రదర్శన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్స్ ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, రూట్ల వారిగా రవాణా, వ్యయ పరిశీలన, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సామాగ్రి సరఫరా వంటి అంశాల్లో ప్రణాళిక బద్ధంగా ముందస్తు గా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ను ఖచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖతో సమన్వయంగా పని చేయాలని సూచించారు. నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, సంబంధిత నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కరిపె విలాస్ నియామకం



**సారంగాపూర్,అక్టోబర్ 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కరిపే విలాస్ ను బీజేపీ శాసనసభ పక్ష నేత నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆదివారం నియమించారు. నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం నిర్మల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం జిల్లాలో పార్టీ బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో మరింతగా విస్తరించడం కోసం శక్తి వంచన లేకుండా పూర్తి నిబద్ధత క్రమ శిక్షణ అంకిత భావంతో అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ ప్రజల ఆకాంక్షలు నెర వేర్చడంలో సంకల్పంతో పనిచేస్తూ ముందుకు సాగుతానని విలాస్ తెలిపారు.

# కరిపే విలాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**సారంగాపూర్,అక్టోబర్6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీజేపీ శాసనసభ పక్ష నేత నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి , బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ కలిపి విలాస్ ను నియమించడంతో బిజెపి పార్టీ నాయకులు సోమవారం విలాస్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅయిర రాజారెడ్డి, ఇప్ప శ్రీకాంత్ రెడ్డి , సాహెబ్ రావు దినేష్ మధు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులకు అభినందన

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 6 (జనంసాక్షి):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల రంగశా యిపేట లో పదవ తరగతి చదువుతున్న పోలేపల్లి రాబిన్, కోట వైష్ణవిలు గత నెలలో 25 వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిజాంబాద్ జిల్లాలోని ముప్కల్‌లో జరిగిన 35వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల




బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొన్న సందర్భంగా సోమవారం వారిని అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రామకృష్ణారెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ గోగు నారాయణ. ఈ సందర్భంగా భవిష్యత్తులో మంచి క్రీడాకారులు ఎదగాలని వారు ఆకర్షించారు.

# మృతు రాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**గణపురం ,అక్టోబర్ 06 (జనంసాక్షి):** మండలంలోని చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు తల్లి శారదా ఇటీవల మృతి చెందగా సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సాను



భూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామ ర్శించిన వారిలో ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొట్టేముక్కుల కేశవరావు , బిఅరెస్ గణపురం మండల అధ్యక్షుడు మోత కర్ణాకర్ రెడ్డి, భూ పాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు గారు, నాయకులు ఐలోని రామచంద్రారెడ్డి, దాసరి రవీందర్,తోట శ్రీను, ఉడుత సాంబయ్య ,పెంచాల రవీందర్, జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను సాధించడమే వారికి ఘన నివాళి

- యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న
- ఘనంగా అమరజీవి కామ్రేడ్ పోనుగోటి చంద్రమౌళి సంతాప సభ

**చెన్నారావుపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి):** అమరజీవీరుల త్యాగాలను పునికి పుచ్చుకొని వారి ఆశయాలను సాధించడమే వారికిచ్చే ఘనమైన నివాళి అవుతుందని ఐక్య ప్రజానాట్యమండలి (యుపిఎన్ఎం) రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న అన్నారు. సోమవారం అమరజీవి కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి సంతాప సభ పాపయ్యపేట గ్రామంలో మండల కన్వీనర్ జన్ను రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కన్నం వెంకన్న మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న దోపిడిని వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపన కోసం ఎర్ర జెండా పట్టుకొని శ్రమజీవులకు అండగా నిరంతరం పరితపిస్తూ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చూపిన బాటలో ముందుకు సాగిన అమరవీరుడు కామ్రేడ్ పొనుగోటి చంద్రమౌళి ధన్యజీవుడన్నారు. ఈయన అనేక నిర్బంధాలను, కేసులు, దెబ్బలను తట్టుకొని కుటుంబం కంటే పార్టీయే ఊపిరిగా సర్వం త్యాగం చేసిన గొప్ప యోధుడని అలాంటి అమరవీరుడి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నీతిగా నిజాయితీగా వర్గ సామాజిక ఉద్యమాలను నిర్మించాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని విస్తరించేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలని ఈ క్రమంలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకొని నిలబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గాజుల వెంకటయ్య, సొల్లేటి సీతారాములు, అల్లి సాబ్, ఎండి. గోరెమియా, మొర్రి శీను, పెరమాండ్ల ఎల్లగౌడ్, అబ్బదాసి అశోక్, బుడిగె నాగయ్యలతోపాటు అమరజీవి చంద్రమౌళి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఉస్మానియా చరిత్ర శాఖలో తాళ్ల అజయ్‌కు డాక్టరేట్

**చెన్నారావుపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర శాఖలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట(రాజీవ్ నగర్ కాలనీ) గ్రామానికి చెందిన తాళ్ల అజయ్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. మాజీ చరిత్ర విభాగాధిపతి, మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, సోషల్ సైన్స్ డీన్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ మ్యూజియం, హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర (1956 - 2014) అనే అంశం పై పరిశోధన చేపట్టాడు. పరిశోధనలో భాగంగా జాతీయ ఫెలోషిప్ ఐసిఎస్ఎస్ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) కి ఎంపికై డాక్టోరల్ ఫెలోగా పరిశోధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించాడు.తాళ్ల యాకయ్య, కరుణశ్రీ దంపతుల కుమారుడైన అజయ్ పాఠశాల విద్య 10 వ తరగతి చెన్నారావుపేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల, ఇంటర్మీడియట్ మహేశ్వర (ఎంఆర్), డిగ్రీ ఆచార్య కళాశాలలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజీలో ఎంఏ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మొదటి నుండి సామాజిక శాస్త్రాల విద్య అధ్యయనంతో పాటు చదువుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలనే లక్ష్యంతో సామాజిక సమస్యల పరిష్కారంగా సామాజిక, రాజకీయ అంశాల పట్ల చురు గ్గా ఉంటూ అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించాడు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. గ్రామంలో భీమ్ సేన యూత్ ఏర్పాటుచేసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేశాడు. దళిత శక్తి ప్రోగ్రాం (డిఎస్పి) మండల అధ్యక్షుడిగా విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేశాడు. ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్టిఎస్ఏ) ను ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు ఉద్యమం, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల చైతన్య కార్యక్రమాలు నిర్వహించాడు. అజయ్‌కి డాక్టరేట్ రావడంతో బంధుమిత్రులు, తోటి మిత్రులు పలువురు అభినందించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ

- ధర్మ యుద్ధం
- జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్



**చిట్యాల, అక్టోబర్ 6 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అధినాయకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమానమైన రాజకీయ అవకాశాలు ధర్మసమాజ్ పార్టీ కల్పిస్తుం దన్నారు. అగ్రవర్ణ నాయకత్వంలో నడుస్తున్న పార్టీలు మెజారిటీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్ని రంగాలలో అన్యాయం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్య ఉద్యోగ నామినేటెడ్ పదవులలో ముందుగా సమన్యాయం చేయాలన్నారు. తెలంగాణ బహుజన ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న అగ్రవర్ణ పార్టీల కు అభిముఖంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల స్వధర్మంతో, స్వశక్తి ఉద్యమంతో నిర్మాణమైన ధర్మస మాజ్ పార్టీ మెజారిటీ ప్రజల స్వరాజ్య కాంక్షను నెరవేర్చడానికి మాన్యశ్రీ కాన్షిరాం యుద్ధనీతితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మ యుద్ధం చేయబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పర్లపల్లి కుమార్, ఉపాధ్యక్షుడు పుల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రమేష్, కార్యదర్శి మట్టేవాడ కుమార్, నవాబుపేట గ్రామ కమిటీ నాయకులు చిలుముల శశి కుమార్, చిలుముల కృష్ణ,పర్లపెల్లి వంశీ, బొడ్డు పాల్ చరణ్ పాల్గొన్నారు.

# గోవిందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**శాయంపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గోవిందా పూర్ గ్రామంలోఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు ఇస్తూ, వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగిందని గ్రామ శాఖ అధ్యక్షులు నర్రరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నర్రరాజు మాట్లాడుతూ.. రైతులకి ఇస్తామని చెప్పిన రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు, మహిళలకు ఇస్తామన్నా రూ. 2500/- ఇవ్వలేదు, వృద్దులకు, వితంతువులకి, వికలాంగులకి పెన్షన్స్ పెంచనులేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టిండు ఇవ్వలేదు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సొల్ల కిష్టయ్య, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల లక్ష్మణ్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు బైరి రాజకుమార్, ప్రధాన కార్యదర్శి బూర సత్యనారాయణ, నాయకులు నర్ర వెంకటేష్ ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# బాకీకార్డులతో కొత్త నాటకానికి తెరలేపిన బీఆర్ఎస్

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి):** బాకీ కార్డుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నాటకానికి తెరలేపారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షు డు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. శాయంపేట మండల కేంద్రంలో ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బాకీ కార్డులు పంపిణీ చేసిన నేపథ్యంలో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం నుండి పిఎసిఎస్ భవన నిర్మాణం కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భూమి పూజ చేసిన శిలాఫలకం వరకు పాదయాత్ర చేసి అట్టి శిలాఫలకం వద్ద పిండ ప్రధానం కార్యక్రమం నిర్వహించారు . తదనంతరం బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... ఏ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయాలని ఉద్దేశంతోటే ఇస్తార న్నారు మిగులు రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అవినీతికి పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్న క్రమంలో పాలనలో కనీసం రెండేళ్లు పూర్తికా కుండానే తమ ఉనికి కోసం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 22 నెలల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణమాఫీ, సన్నాలకు బోనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, సుమారు 60 వేల ఉద్యోగ కల్పన, రేషన్ కార్డుల పంపిణీ హామీలు అమలు అవుతున్నాయని, మేనిఫెస్టోలో లేని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం సైతం అమలు జరుతుం దని, ఈ పథకాలు బీఆర్ఎస్ నాయకులకు కూడా అమలయ్యాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి ఇంటికొక ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్‌లు, కేజీ టు పీజీ విద్య, పోడు భూ ముల పట్టాలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ముస్లిం లకు రిజర్వే షన్లు ఇలా ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ అమలు చేశారో చెప్పాలని నిలదీశారు. శాయంపేట మండలానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎంతో బాకి పడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో గెలిచి, వా రి సతీమణికి పదవితెచ్చుకున్నారే తప్ప అభివృద్ధి చేసిన పాపాన పోలేదు. పిఎసిఎస్ భవనానికి శిలాఫలకం వేసి నిధులున్నా కట్టించలేని అసమర్థు లు. శాయంపేట పిఎసిఎస్ లో మాజీ పాలకవర్గ సభ్యులు అయిన గండ్ర వెంకట రమణారెడ్డి అనుచరులు 15 లక్షల రూపాయల అవినీతికి పాల్పడి సొసైటీకి బాకీ పడితే అవి రికవరీ చేయించలేని అసమర్థ నాయ కులు గండ్ర వెంకట రమణారెడ్డి .. అట్టి రూపాయలను వెంటనే రికవరీ చేయించి కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడాలని మేము డిమాండ్ చేస్తు న్నాం అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి 15 రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్స్ తెచ్చి, కట్టిస్తా అన్నారు. కట్టించారా, డ్రైనేజీలు లేని రోడ్డు వేసి స్థానికులను ఇబ్బందులు పెట్టడం వాస్తవం కాదా,సుమారు 200 డబుల్ బెడ్రూమ్ లకు శిలాఫలకాలు వేశారు కట్టించారా, జిపి భవనాలకు శిలాఫలకాలు వేశారు కట్టించారా,మండల ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే అంబులెన్స్ కావాలని అడిగితే డీజిల్ ఎవరు పొయ్యాలి,ఎవరు నడపాలి,అని అవహే ళనగా మాట్లాడింది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కంఠ మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- గౌడ సంఘం, కులస్తుల ఆధ్వర్యంలో బోనాలు సమర్పణ



**నర్సంపేట అక్టోబర్ 6 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం . గౌడ కుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, జమదగ్ని పండుగ సందర్భంగా మూడవ రోజున కంఠ మహేశ్వర స్వామి ఆలయంనకు గౌడ కులస్తులందరూ ఊరేగింపుతో డప్పు చప్పులతో చేరుకొని కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ లకు బోనాలను సమర్పించారు. పురవీధుల వెంట భాజా, భజంత్రీలు నృత్యాలతో శ్రీకంఠమహేశ్వర స్వామి దేవాలయం చేరుకొని శ్రీ కంఠమహేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవం, పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, గిరగాని చంద్రమౌళి, కొయ్యడి కొమురయ్య, ఉపాధ్యక్షులు గాదెగోని సాంబయ్య గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి నాతి సదానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగులగాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, మాజీ అధ్యక్షులు గిరగాని సాంబయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, సోల్తి సారయ్య గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, పంజాల రాజు గౌడ్, బుర్ర వేణు గౌడ్, డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి సనత్, గిరగాని శ్రీనివాస్ గౌడ్, ఉడుగుల శ్రీనివాస్ గౌడ్, , చుక్క కనకయ్య, వేముల ఆయిలు సమ్మయ్య, పూల్లూరి చిన్న రవి, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి

- జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్



**ఖానాపూర్ అక్టోబర్ 06 (జనంసాక్షి):** రానున్న పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. సోమవారం నియో జకవర్గ కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సన్నాహక సమావే శంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో పోటీ చేసే అభ్యర్థులు ఉంటారని వారిలో నైపుణ్యత ఉండి గెలిచే సత్తా ఉన్నవారికి అవకాశం కల్పించాలని అన్నారు. అలాగే స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ స్థానాలలో గెలుపు గుర్రాలకే అవకాశాలు ఇచ్చే విధంగా గ్రామస్థాయిలో నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అందరి లక్ష్యం ఒకటిగా పెట్టుకుని క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు వర్తింప చేస్తున్న పథకాలను వివరించాలని సూచించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బుద్ధి చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమా వేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకుల శ్రీనివాస్‌తో పాటు నాయకులు రవీందర్ రెడ్డి, అనిల్ రావు పాల్గొన్నారు.

## రేగొండ సర్పంచ్ పోటీలో విద్యార్థి ఉద్యమకారుడు మైస్ సురేందర్ స్వతంత్ర అభ్యర్థి



**రేగొండ,అక్టోబర్ 06 (జనంసాక్షి):** స్వతంత్ర అభ్యర్థిగా రేగొండ సర్పంచ్ పదవికి బరిలో నిలువనున్నట్లు మండల కేంద్రానికి చెందిన మైస సురేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 2009 సంవత్సరం లో ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కి తన సేవలు అందించిన అనుభవం సురేందర్ ఖాతాలో జమచేయబడి ఉంది. అంగన్వాడి ఆశా వర్కర్ల జీతాల పెంపు కోసం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించడంలో సురేందర్ ముఖ్య పాత్ర పోషించారు. 2015లో గ్రామ వార్డు సభ్యునిగా గెలుపొంది, ఇప్పుడు రేగొండ గ్రామ సర్పంచ్ గా మరింత అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన మాటలను తెలిపారు. మొదటి నుండి ప్రజల సమస్యల కొరకై పోరాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ తనదైన ముద్ర వేసుకున్న సురేందర్‌కు ఈ పోటీ కలిసి వస్తుంది అన్న చర్చ వినబడుతుంది.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**గణపురం, అక్టోబర్ 06 (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాలలో సోమవారం మృతి చెందిన కుటుంబాలను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ గ్రామంలో మామిడి పెద్ద రాజయ్య అలాగే నగరంపల్లి గ్రామంలో మేకల సలేందర్, ధర్మారావుపేట గ్రామంలో పూజారి మల్లయ్య మృతి చెందగ వారి కుటుంబ సభ్యులనుపరామర్శించిన బిఅర్స్ మండల పార్టీ ప్రసిడెంట్ మోతె కరుణాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామంచ భద్రయ్య, గంధం ఉధాకర్, నాయకులు మద్దెల అశోక్, చాడకిష్ట స్వామి,గండు శ్రీధర్, ఆకుల తిరుపతి, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, పోతుల విజేందర్, తిప్పని విష్ణు, ఆకుల వీరాస్వామి,బండారి మహేందర్, మంగ రాజు, మల్లారపు సమ్మయ్య పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత



**చిట్యాల, అక్టోబర్ 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కోసూరు పల్లి గ్రా మానికి చెందిన చిలుక రాకేష్ తన వివో మొబైల్ గత 6 నెలల క్రితం పోయింది. వెంటనే బాధితుడు చిట్యా ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు .స్పందించిన పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్‌ను గుర్తిం చగా ఎస్సై శ్రావణ్ కుమార్ వరంగల్ నుంచి మొబైల్‌ను తెప్పించి బాధితునికి సోమవారం అందజేశారు. మొబైల్‌ను గుర్తించడంలో భాగస్వాములైన కానిస్టేబుల్ లాల్ సింగ్‌ను ఎస్ఐ శ్రవణ్ కుమార్ అభినందించారు.

## రెడ్డి గాండ్ల వారిని బీసీలుగా అనర్హులుగా ప్రకటించాలి




**కాళేశ్వరం , అక్టోబర్ 07,(జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి గాండ్ల కులస్తులను బీసీ లుగా పరిగణనలోకి తీసుకోవద్దని,వారు బీసీ కులాలకు చెందిన వారు కాదని,వారిని బీసీ కులాలకు అనర్హులను చేయాలని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు సముద్రాల తిరుపతి,బీసీ కుల సంఘాల నాయకులు గడ్డం స్వామి,తడకల జగదీష్,తన్నీరు రాఘవేంద్ర,అడప మల్లయ్య, గుజ్జేటి శ్రీనివాస్,కడార్ల రాజబాపు,దాగం సంతోష్,రెబ్బ ప్రతీప్,తిప్పరి రవి, చెన్నూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బలరాం జాదవ్

**నెరడిగొండ అక్టోబర్ 6 (జనంసాక్షి):** మండలంలోని వాగ్దరి గ్రామానికి చెందిన జనంసాక్షి జర్నలిస్ట్ జాదవ్ రామారావు,జాధవ్ భీంరావు ల తమ్ముడు జాదవ్ పరుశురాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ముధోల్ లో గెస్ట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో అనారోగ్యంతో రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం రోజున ఇట్టి విషయం తెలుసుకొన తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధితుల ఇంటికి వెళ్లి కుటుంబ సబ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అలాగే సూర్య జర్నలిస్ట్ పోతన్న కూడా వచ్చి కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధ్యర్యన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బాధితుడి కుటుంబ సభ్యులు నాయకులు రాథోడ్ గణేష్ నాయక్ చేటిపల్లి వెంకటేష్ ఉన్నారు.



# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి

• బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్

**బచ్చన్నపేట అక్టోబర్ 6 (జనంసాక్షి):** స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటాలని జనగామ జిల్లా బిజెపి అధ్యక్షులు సౌడు రమేష్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామంలో నుండి బిజెపి అభ్యర్థులు పోటీ చేయాలన్నారు . నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృతం చేయాలని సూచించారు. నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం తీసుకువచ్చిన పథకాలే మా అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. అలాగే ముందు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి పేర్లను నమోదు నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి సంపత్, పిఎసిఎస్ఈ మాజీ వైస్ చైర్పర్సన్ సిద్ధులు, మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షులు చక్రపాణి, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, నగేష్, పరంధాములు, సందీప్, సురేష్, రమేష్, రాజశేఖర్, మరియు గ్రామాల భూత అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ బాకీ కార్డుతో మోసాలను ఎండగడదాం



**చిట్యాల సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** కాంగ్రెస్ బాకీ కార్డుతో మోసాలను ఎండగడదామని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ మండలంలోని అందుకు తండా, వెంచరామి గ్రామాలలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు అల్లం రవీందర్, యూత్ అధ్యక్షులు తౌటం నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు పాల్గొన్నారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని తెలిపారు. వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని, ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాసు కుమార్, భూక్య రాజు, పల్లె శశిధర్ రెడ్డి, భూక్య మోహన్, కాసు సురేష్ ,మేకల పోషాలు, పుల్లల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్‌కి దేహశుద్ధి చేసిన స్థానికులు పోలీసులకు అప్పగింత

**రేగొండ, అక్టోబర్ 06 (జనంసాక్షి):** వృద్ధురాలు మెడలో నగలు దొంగలించబోయి పట్టుబడిన వ్యక్తికి దేహశుద్ధి చేసిన ఘటన మండలంలోని లింగాల గ్రామంలో సోమవారం జరిగింది.ప్రజలు తెలిపిన ప్రకారం మండలంలోని లింగాల గ్రామానికి చెందిన వృద్ధురాలు పరకాలకు నుండి లింగాలకు వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి వృద్ధురాలు వెంటపడి నగలు దిగలించే ప్రయత్నం చేయగా ఆ వృద్ధురాలు కేకలు వేస్తూ పరులు తీసింది. ఆదారిలో ద్విచక్ర వాహనం పై వెళున్న కొందరు వ్యక్తులు దొంగను వెంబడించగా పరిగెత్తుతున్న గ్రామంలో లింగాల గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అతని పట్టుకుని దేని శుద్ధిచేసి రేగొండ పోలీసులకు అప్పగించారు. కాగా వృద్ధురాలు వెంటపడిన వ్యక్తిది చిట్యాల మండలం జూకల్ గ్రామంగా తెలుస్తుంది.



# 8 నుండి ఆధార్, బ్యాంకు వివరాల పరిశీలన

• డీఐఈఓ శ్రీధర్ సుమన్
• 16 వరకు ప్రత్యేక పరిశీలన షెడ్యూల్

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 06 (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూ.కళాశాలల్లో టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది యొక్క ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను వరంగల్ ఇంటర్మీడియేట్ కార్యాలయంలో పూర్తిస్థాయి తనిఖీ నిర్వహించి ఆమోదించనున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. డీఐఈఓ ఆమోదం పొందిన సిబ్బందికి ప్రత్యేక యూనిక్ ఐడీ జారీ చేయనున్నారని, వీటి కోసం అన్ని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు వెబ్ సైట్ ద్వారా "స్టాఫ్ డాటా ఎంట్రీ" లో ఆధార్, అకౌంట్ నంబర్, పాన్ నంబర్, అపాయింట్ మెంట్ తేదీ, జన్మతేదీ తదితర అన్ని వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కళాశాల సిబ్బంది వివరాలు ఆమోదించడానికి అన్ని కళాశాలల సిబ్బంది డాక్యుమెంట్ల భౌతిక పరిశీలన నిర్వహించనున్నారని, ఆయా కళాశాలలకు ప్రత్యేక షెడ్యూల్ రూపొందించారు. 8,9 తేదీల్లో ప్రభుత్వ, ఎయిడెడ్ జూ కళాశాలలకు, 10,13 తేదీల్లో ప్రైవేట్ జూ కళాశాలలకు 14,15,16 తేదీల్లో ప్రభుత్వ రంగ కళాశాలలకు ప్రత్యేక తనిఖీ నిర్వహించి మొత్తం 864 మంది సిబ్బంది డాక్యుమెంట్ల వెరిఫికేషన్ చేపట్టిన తర్వాత అప్రూవ్ చేయన్నట్లు స్పష్టం చేసారు. డీఐఈఓ ఆమోదించగానే యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, ఈ ఐడీని భవిష్యత్తులో ఇంటర్ పరీక్షలు, మూల్యాంకనంకు గాను శాశ్వతంగా ఉపయోగించనున్నారని తెలిపారు.




# స్థానిక పోరులో బిజెపి సత్తా చాటాలి

• బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి



**చిట్యాల, అక్టోబర్ 6 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ, కార్యాలయంలో మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశీధర్ రెడ్డి పాల్గొని, కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో బిజెపి జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త, గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ ,సర్పంచులు, వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బిజెపి అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బిజెపి బలమైన పునాదిగా ఏర్పడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఆశా కిరణంగా నిలుస్తున్నాయని, ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జనధన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యతని అన్నారు .ప్రజలు బిజెపి ప్రభుత్వంపై నమ్మకం పెరగడానికి కార్యకర్తలే మూలం. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బిజెపి బలపాటును విస్తరించాలి. మోడీ సంకల్పాలు గ్రామస్థాయికి చేరాలంటే మన అందరం ఒక జట్టుగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కు కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తీగల జగ్గయ్య ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలీఫ్ ,జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శశి ,కార్యదర్శి సుధా గాని శ్రీనివాస్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శిలు మైదం శ్రీకాంత్, పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించి

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

• జిల్లా వైద్యాధికారి గోపాలరావు

**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 06 (జనంసాక్షి):** రాయినిగూడెం ప్రాథమిక ఆరో గ్య కేంద్రం పరిధిలోని మల్లంపల్లి మరియు జాకారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ఆకస్మిక తనిఖీ చేసి, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని, సెంటర్లోని అన్ని రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మాతా సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు 100 శాతం చేయాలని, శిశు ఆరోగ్యము , వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పిల్లలందరికీ వ్యాధి నిరోధకటికాలు సరియైన టైంలో వేయాలని, జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో ప్రతి ఆశ పది చెమట పరీక్షలను ప్రతి నెలలో చేయించాలని వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే నిక్షయ్ పోర్టల్ నమోదు చేసి, వారికి మందులను పంపిణీ చేసి, ట్రీట్మెంట్ను మొదలు పెట్టాలని, మరియు జాతీయ అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమమంలో మధుమేహము రక్తపోటు క్యాన్సర్ పరీక్షలను నాలుగో విడత స్క్రీనింగ్లో చేయాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100% చేయాలని లేనియెడల సిబ్బందిపై శాఖా పరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బుగులోని జాతర వేలం పాటల తేదీలు ఖరారు



**రేగొండ,అక్టోబర్ 06 (జనంసాక్షి):** రేగొండ మండల పరిసర ప్రాంత ప్రజల వైకుంఠపాలిగా విరాజిల్లుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రతీ కార్తీక మాసంలో అంగరంగ వైభవంగా జరుగనుండగా... ఈ ఏడాది జాతర పురస్కరించుకొని వేలం పాటలు ఈనెల 9వ తేదీ గురువారం నిర్వహించనున్నట్లు జాతర ఈవో బిల్ల శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రతి యేట నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది. దీంతో ఈ యేడు కూడా నవంబర్ మాసంలో జరిగే జాతరకు కొబ్బరికాయలు,లడ్డు పులిహోర అమ్ముకొనుటకు వచ్చే నెల నవంబర్ 3 నుండి 10 వరకు తేదీలు ఖరారు చేశారు.దీంతో ధరావత్తు సొమ్ములు రూ. ఒక లక్ష ఉండగా గతేడాది కొబ్బరికాయల కు రూ.1,47000 లు, అలాగే లడ్డు పులిహోరకు రూ.20,3000 లు హెచ్చు పాటలు వచ్చాయని తెలిపారు.ఇట్టి వేలం పాటలను తిరుమలగిరి గ్రామపంచాయతీ వద్ద బహిరంగంగా నిర్వహించనున్నట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 06 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మురళి నాయక్ క్యాంప్ ఆఫీస్ నందు యువ జన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం ప్రారంభమైన ఈ రక్తదాన శిబిరంలో యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది పాల్గొని రక్తదానం చేశారు. జన్మదినం అంటే కేవలం వేడుక కాదు, సమాజానికి ఉపయోగపడే రోజుగా మార్చుకోవాలి అనే ఎమ్మెల్యే మురళీ నాయక్ సిద్ధాంతం మేరకు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం నిర్వహించారు. రక్తదానానికి ముందుకు వచ్చిన యువతకు ఫోన్ లో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో మహబూబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ లోయ, జిల్లా పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, జిల్లా పార్టీ, మండల పార్టీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం 3 వేల మందికి అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదన్ లోయ, పద్మం ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముల్లి నాయక్ 60వ జన్మదిన సందర్భంగా ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకి, నియోజకవర్గ ప్రజలకి రుణపడి ఉంటాం. 3 వేలకు పైగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభిమానులు అన్నదానంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు. ఇక ముందు



ముందు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మేము ప్రజల మనసులం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేవారం ప్రకాష్ రెడ్డి, రమేష్ చందర్ రెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, నీరుటి లక్ష్మీనారాయణ, పోతరాజు రాజు, మిట్ట కంటి రాంరెడ్డి, చిట్టే వెంకన్న, ఖలీల్ పాషా, రమేష్, బోడ రవి, బెల్లంకొండ శ్రీనివాస్, నర్సింగ శ్రీనివాస్, గునిగంటి కమలాకర్, బండి వెంకన్న, సుదర్శన చారి, ఏ రఘు, భూక్య శ్రీనివాస్, జిలుగుల భాస్కర్, చంటి, సాయి, శ్రీను, స్వర్ణలత, విజయలక్ష్మి, లక్ష్మి, తేజ, రాంపల్లి నవీన్, గొల్లపల్లి మహేందర్, మధు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మానుకోట నియోజకవర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేషన్ వెంటనే చెల్లించాలి

- పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతిపత్రం



**గూడూరు,అక్టోబర్ 06 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొని విజయవంతం చేసిన ఎన్యుమరేటర్లకు చెల్లించవలసినటువంటి రెమ్యూనరేషన్ ను వెంటనే చెల్లించాలని పిఆర్టియు(టి ఎస్)గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ కుటుంబ సర్వే జరిగి సంవత్సర కాలం గడిచినప్పటికీ ఇంకా చెల్లించకపోవడం బాధాకరమని,ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై దృష్టి సారించి, వెంటనే నిధులు విడుదల చేసి ఎన్యుమరేటర్ల ఖాతాలో జమ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర,ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు,జిల్లా బాధ్యులు తోగరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణపురం గౌడ సంఘం అధ్యక్షుడిగా మార్క మొగిలి గౌడ్

- డ్రా పద్ధతిలో నూతన కమిటీ ఎంపిక

**గణపురం, అక్టోబర్ 06 (జనంసాక్షి):** గణపురం గీత సహకార సంఘం నూతన అధ్యక్షునిగా మార్క మొగిలి గౌడ్ ఎన్నికయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రా పద్ధతిలో ప్రతి ఏడు నూతన కమిటీని ఎంపిక చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన డ్రాలో అధ్యక్షులుగా మార్క మొగిలి గౌడ్, ఉపాధ్యక్షులుగా మార్క రవీందర్ గౌడ్, డైరెక్టర్లుగా అరెల్లి కుమార్ గౌడ్, మంద రవికుమార్ గౌడ్, దిండు భద్రయ్య గౌడ్, మంద అశోక్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, బత్తిని విష్ణు గౌడ్, పోశాల రాజయ్య గౌడ్ లు ఎన్నికయ్యారు. సంవత్సర కాలం పాటు డ్రా పద్ధతిలో ఎంపికైన కమిటీ కొనసాగనుంది.



## రోడ్డు ప్రమాదల నివారణకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి ఎస్సై సాయికిరణ్



**కడెం అక్టోబర్ 6 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తప్పక పాటించాలని కడెం ఎస్సై సాయికిరణ్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సోమవారం కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద గ్రామస్తులతో కలిసి రోడ్డుకు ఇరువైపు లా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. మూలమలపుల వద్ద వాహనదా రులు గమనిస్తూ నెమ్మదిగా వెళ్లాలని ఎస్సై సాయికిరణ్ కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే వాహనదా రులు రోడ్డు భద్రత నిభందనాలు తప్పక పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాల ని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపి తమనే నమ్ముకు న్న తమ కుటుంబాలను కష్టాల్లోకి నెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఏఎస్సై మాన్సింగ్ పోలీసులు సాయి, వంశీ, విశాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడవుల్ని వన్య ప్రాణుల్ని కాపాడుదాం పర్యావరణానికి తోడ్పడదాం

**కడెం అక్టోబర్ 6 (జనంసాక్షి):** అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని, అడవుల్ని, వన్య ప్రాణుల్ని కాపాడదాం. పర్యావరణానికి, రాబోయే తరానికి తోడ్పడుదాం అని కడెం ఎఫ్ఆర్ఓ గీతారాణి



అన్నారు. 71వ వన్యప్రాణి సప్తహ వారోత్సవాలలో బాగంగా సోమవారం రోజున కడెం మండల కేంద్రంలో స్థానిక ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి అటవీ శాఖఅధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అడవులు, వన్య ప్రాణులతోనే పర్యావరణం సమతుల్యంగా ఉంటుందన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం కడెం మండలంలోని పాండవపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అడవులు, వన్యప్రాణుల సంరక్షణ వాటి ఆవశ్యకత పట్ల విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓలు ప్రకాష్, సిద్ధార్థ ఎఫ్ఎస్ఓలు రవి కుమార్, కింగ్ ఫిషర్, ఆనంద్, ఎఫ్బీఓలు రవి వసంత్, జిజియ, శంకర్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద కొడెపాక గీత పారిశ్రామిక సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**శాయంపేట ,అక్టోబర్6 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోనిపెద్ద కోడెపాక గీత పారిశ్రామిక సహకార సంఘంమరియు మైలారం గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులందరూ కలసి ఏకగ్రీవంగా పెద్ద కోడెపాక అధ్యక్షునిగా తడక శ్రీనివాస్ ,ఉపాధ్యక్షుడిగా తడక సుధాకర్ , గౌరవాధ్యక్షునిగా తడక ఈశ్వర్ ,మైలారం అధ్యక్షునిగా ఐలి రాజు , ఉపాధ్యక్షుడిగా అయిలీ సురేష్ , కార్యవర్గ సభ్యులుగాతడక ఆగయ్య , రాపర్తి మల్లయ్య ,గట్టు కొమురయ్య ,మార్క రఘుపతి , ఐల తిరుపతి , తడక శంకర్ లను కుల సంఘ సభ్యులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## బీజేపీ నిర్మల్ జిల్లా మీడియా కన్వీనర్ గా బుర్ర రమేష్ గౌడ్



**కడెం అక్టోబర్ 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా మీడియా కన్వీనర్ గా కడెం మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త బుర్ర రమేష్ గౌడ్ ను పార్టీ అధిష్టానం నియమించారు. ఈ సందర్భంగా సోమవారం రోజున మీడియాతో రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై ఎంతో నమ్మకంతో జిల్లా మీడియా కన్వీనర్ గా ప్రకటించినందుకు పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతూ సేవలు అం దిస్తానని అన్నారు. జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఈసారి స్థానిక సంస్థల సమరంలో బిజెపి జెండా ఎగరవేయడం కాయం అని అన్నారు. ఈ అలాగే ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ గారికి, బిజీఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి, ముధోల్ ఎంఎల్ఏ రామ రావు పటేల్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం కాశవేణి శ్రీనివాస్ యాదవ్



**కడెం అక్టోబర్ 6 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల పై కడం మండల కేంద్రంలో సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల్ అధ్యక్షులు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రితీష్ రాథోడ్, శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాతుదమని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో 10 ఎంపీటీసీ స్థానాలు 1 జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ గెలుపుకై గట్టి ప్రయత్నం చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు నాగవత్ శారద, నల్ల రవీందర్ రెడ్డి, అంకం మహేందర్, మోహన్ నాయక్, క్రిష్టయ్య, సత్తన్న, శ్రీరామ్, శ్రీను, భూమన్న, ములికి కృష్ణ, కర్ణాటక భీమన్న, తిరుమలయ్య, నల్లగొండ, మాదాసు నర్సయ్య, రామగిరి రంజిత్ మరియు శక్తి కేంద్ర ఇంచార్జి లు, బూత్ కమిటీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఆరోగ్య కేంద్రం తనిఖీ

- జిల్లా వైద్యాధికారి మధుసూదన్

**మల్హర్, అక్టోబర్ 05 (జనంసాక్షి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా



తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపి రిజిస్టర్, మెడిసిన్, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్, ఇతర రికార్డులు, పరిసరాలు పరిశీలించి పలువురు రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల పై ఆరా తీశారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమయపాలన పాటించని సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిడిఎం నల్ల మదుబాబు, వైద్యధికారి వినయ్ భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల జోలికొస్తే సహించేది లేదు:మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లి అక్టోబర్ 06(జనంసాక్షి) :** ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్లా వెంకట స్వామి మంత్రి పొన్నం ప్రభాకర్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.భీమదేవరపల్లి మండలం ముల్క నూర్‌లో సోమవారం అయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సంద ర్భంగా వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రెస్ మీట్‌కు ఆలస్యంగా వచ్చిన సంద ర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు అని పేర్కొ న్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నాయకు డుగా గుర్తింపు పొందిన పొన్నం ప్రభాకర్,దళిత మంత్రిపై ఇలా మాట్లాడడం తగదు ఇప్పటికీ బహిరంగ క్షమాపణ చెప్పాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలులధర్నాలు ఉంటాయి అని హెచ్చరించారు.

## తాడిచర్లలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన
- డిఎస్పి సూర్యనారాయణ



**మల్హర్,అక్టోబర్ 06(జనంసాక్షి):** స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. సోమవారం కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ తో కలిసి మండల కేంద్రమైన తాడిచర్ల లోని హనుమాన్ జంక్షన్ నుంచి పాత గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని 246-247 పోలింగ్ కేంద్రాల వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేల సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంటసివిల్, టిజిఎస్పీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాటికొండ రోడ్డు గుంతలు పూడ్చిన నీల శ్రీనివాస్

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 06 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రం నుండి కొత్తపెల్లి మీదుగా తాటికొండ వరకు రోడ్డంతా గుంతల మయం కావడంతో తాటికొండ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకుడు నీల శ్రీనివాస్ ముదిరాజ్ తన సొంత జెసిపి తో సోమవారం రోడ్డు గుంతలు పూడ్పిం చారు. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రం నుండి కొత్తపల్లి మీదుగా తాటికొండ వరకు రోడ్డంతా గుంతల మయమై వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కొందరు నాయకులు, సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్స్ వారు తమ సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్నటువంటి గుంతల లో మట్టిపోయించారు. ఇటీవల కురిసిన వర్షాలకు మళ్లీ రోడ్డంతా గుంతల మయమై ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తాటికొండ గ్రామానికి చెందిన నీల శ్రీనివాస్ ముదిరాజ్ వెంటనే స్పందించి గుంతలను పూడ్పించారు. గుంతల్లో జెసిబి తో మట్టి పోయించిన శ్రీనివాసును పలువురు అభినందించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, రెండు గ్రామాల నాయ కులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి 15 కోట్లతో తాటికొండ కు మంజూరైన రోడ్డు పనులను కాంట్రాక్టర్ వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవా లని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డు గుంతలు పూడిపించే కార్యక్రమంలో నీల శ్రీనివాస్ తో పాటు, అక్కెనపల్లి రాజు (కమ్మరి), పాల్గొన్నారు.



# డ్రైన్ లలో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలి

- మట్టే వాడ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో వాల్వ్ ఏర్పాటు పనుల పరిశీలన



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 6(జనంసాక్షి):** డ్రైన్ లలో పేరుకు పోయిన చెత్త ను ఎప్పటికపుడు తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా పరిధి 24 వ డివిజన్ మట్టెవాడ వాటర్ ట్యాంక్‌తో పాటు గోపాల స్వామి గుడి వార్త ఆఫీస్ ఎదురు గల్లి ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్వహించాల్సిన విధులు పై తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మట్టెవాడ వాటర్ ట్యాంక్ ను సందర్శించిన మేయర్ మాట్లాడుతూ 24,28,29 డివిజన్ లలో గత రెండు రోజులుగా నీటి సరఫరాలో అంతరాయం కలిగిన నేపథ్యం లో వాటర్ ట్యాంక్ లో పర్యటించి దెబ్బతిన్న ఔట్ లెట్ వాల్వ్ ను పరిశీలించడం జరిగిందని అట్టి వాల్వ్ స్థానంలో నూతన వాల్వ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మేయర్ అన్నారు.గోపాలస్వామి గుడి నుండి వార్త ఆఫీస్ ఎదురు గల్లి వరకు క్షేత్ర స్థాయిలో పర్యటించిన మేయర్ డ్రైన్ లో పేరుకు పోయిన చెత్త ను పరిశీలించి ఎప్పటికపుడు చెత్త నిల్వవుండకుండా శుభ్రం చేయాలని ప్రధాన రహదారి వెంట డ్రైన్ ను నిర్మించాలని అంతేకాకుండా ఈ ప్రాంతం లో కల్వర్టు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ రామ తేజస్వి శిరీష్ సానిటరీ డి ఈ రాగి శ్రీకాంత్, సూపర్వైజర్ గోల్కొండ శీను, పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యం అభివృదే మార్గం!

- ప్రజాసేవలో కార్యకర్తలు ముందు ఉండాలి
- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**మరిపెడ, అక్టోబర్ 6 (జనంసాక్షి):** గెలిపే లక్ష్యం... అభివృద్ధి మార్గంగా ప్రజాసేవలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందు వరుసలో ఉండి సేవ చేయాలని, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు.రామచంద్రనాయక్‌అన్నారు.సోమవారంమరిపెడమున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలవిస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ అభ్యర్థులను అధికమెజార్టీతోగెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాసేవలో అంకిత భావం గల నాయకులనుగెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ఓ యుద్ధ సైనికులా కృషి చేయాల న్నారు.ఎన్నికల కమిషన్ఇచ్చినరిజర్వేషన్లపై టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ! ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనిఆరోపించారు.అసత్యప్రచారాలతో విషంక క్కుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని పది ఏళ్లలో అప్పుల కుప్పగామార్చారన్నారు. మహిళలకు ఉచిత బస్సు, మహిళలకువడ్డీ లేని రుణాలు 27 వేల కోట్ల రూపాయలు అందజేశామన్నారు. రైతన్నలకు సన్న వడ్లకు బోనస్ ఏకకాలంలో 9 రోజుల్లోనే 9000 కోట్ల అందజేశామని, రైతు భరోసా 21 నెలలోనే 21 వేల కోట్ల తో పాటు, రైతు రుణమాఫీ, చేశామన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి. రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీనాయకులు, కాలం. రవీందర్ రెడ్డి, ఐలమల్లు, ఎస్కే తాజుద్దీన్, బట్టు నాయక్, పి రామ్ లాల్, జి అంబరీష, రవి నాయక్, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు పెట్టినా మేమే గెలుస్తాం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్, హౌస్ బుజుర్గు, తిరుమలగిరి, గూడెప్పాడు, కొత్తగట్టు మల్కపేట గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల సమావేశాల్లో ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా మేమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఏ గ్రామానికి వెల్లినా కెసిఆర్ సంక్షేమ పథకాలు,చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని,అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంతురెడ్డి,6 గ్యారంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి గెలిచిన ప్రకాష్ రెడ్డి ఎక్కడ తట్టెడు మట్టిపొయ్యలేదని,మొన్న పోయిన బతుకమ్మ పండక్కి చీరలిస్తా మని ఎగ్గొట్టి నోళ్ళకు ఓటు ఎలా వేస్తామని గ్రామాల్లో ఆడబిడ్డలు మండి పడుతన్నారన్నారు, అందుకే అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని అంటున్నారన్నారు. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షులు లేతకుల సంజీవరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార స్వామి, మండల సమన్వయకమిటీ సభ్యులు దుంపల బుచ్చిరెడ్డి, కాంతల కేశవరెడ్డి, బొళ్లబోయిన రవియాదవ్,సావురే రాజేశ్వరరావు ఆయా గ్రామాల ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**పాలకుర్తి, అక్టోబర్ 06(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తొర్రూరులో ఆ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై సత్యనారాయణ మాట్లాడారు. నిలువ నీడలేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేసి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న పదేళ్ల కాలంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు గంగు కృష్ణమూర్తి, వీరమనేని యాకాంతరావు, మాజీ వైస్ ఎంపీపీ చిలువేరు కృష్ణమూర్తి, మార్కెట్ వైస్ చైర్మెన్ అనుముల మల్లారెడ్డి, చిలువేరు బాలరాజ్, గోనె కార్తీక్, పసులాది యాకస్వామి, బిక్షపతి, ప్రభాకర్, చిలువేరు సంపత్. జలగం కుమార్ ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు ముమ్మరంగా కసరత్తు..

అభ్యర్థులను పోటీ చేయించే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో ఈ అభ్యర్థుల ఎంపిక కొనసాగుతుంది. ఏళ్ల తరబడి పార్టీలో కొనసాగుతున్న నేతలే కాకుండా రిజర్వేషన్ అనుకూలించకుంటే ఇతర నేతలకు అవకాశం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీకి ధీటుగానే బీఆర్ఎస్ పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. పదేళ్ల పాటు స్థానిక సంస్థలలో కొనసాగించిన పట్టు పెంచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**తేల్చుకోనున్న పార్టీల బలాబలాలు**

స్థానిక సంస్థల ఎన్నికలతో ఆయా పార్టీల బలాబలాలు తేల్చుకోనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోటీ జరిగే అవకాశాలున్నాయి. మొదటి నుంచి ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న బీజేపీ పార్టీ నేతలు ఈ ధఫా కూడా వెనకడుగు వేసే అవకాశాలున్నాయి. మొక్కుబడిగా అభ్యర్థులను ఎంపిక చేయడంతో పాటు నోటిఫికేషన్ రాగానే బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో ప్రధాన పార్టీల కీలక నేతలందరూ ఎంపిక ప్రక్రియలో నిమగ్నమయ్యారు. జిల్లా పరిధిలో తమకు పట్టున్న స్థానాల్లో పోటీ కోసం సీపీఐ, సీపీఎం పార్టీల నేతలు కూడా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. స్థానిక సంస్థలైన సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్ లో ప్రాతినిధ్యం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ నేతల నిర్ణయం బట్టి పోటీ చేయనున్నారు. ఈ ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలై, అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపిక చేసిన తర్వాత గ్రామాల్లో రాజకీయ సందడి జోరందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సమగ్ర కుటుంబ సర్వేను పక్కనబెట్టి రిజర్వేషన్ కేటాయించడమా?



**నెరడిగొండ అక్టోబర్6 (జనంసాక్షి):** మేము బీసీ రిజర్వేషన్‌కి వ్యతిరేకం కాదు.కానీ బీసీ జనాభా లేని గ్రామాల్లో బీసీ రిజర్వేషన్ కేటాయించడం ప్రభుత్వం చేసిన తీవ్రమైన పొరపాటని,ఈ తప్పును తక్షణమే సరిదిద్దుకోవాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురవుతారని ఎన్ హెచ్ఆర్ జిల్లా వైస్ ఛైర్మన్ రాథోడ్ సందీప్ పేర్కొన్నారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది.ప్రతి కుటుంబం వివరాలు సేకరించి,ఏ కులానికి చెందినవారు ఎంతమంది ఉన్నారు, ఎక్కడ ఎస్టీ,ఎస్సీ, బీసీ జనాభా ఎక్కువగా ఉంది అనే పూర్తి సమాచారం సేకరించింది.ఆ సర్వే లక్ష్యం ప్రజలకు న్యాయం చేసే రిజర్వేషన్ విధానం తీసుకురావడమే. కానీ ఇప్పుడు ఆ సర్వే ఫలితాలను పక్కనబెట్టి, 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ కేటాయించడం ప్రజల నమ్మకాన్ని మోసం చేయడమేనన్నారు. బీసీ జనాభా లేని గ్రామాల్లో బీసీ రిజర్వేషన్ తక్షణమే రద్దు చేయాలని, మొత్తం రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా ప్రజల ముందుంచాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే రానున్న రోజుల్లో ఈ తప్పు ప్రజా ఉద్యమానికి దారితీయడం ఖాయమని పేర్కొన్నారు.

## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

వెంటనే స్పందించిన 108 సిబ్బంది పైలట్ రవీందర్, ఈఎంటీ లోహిత లు పున్నమ్మ నివాసానికి చేరుకొని పురిటి నొప్పులు అధికం కావడంతో 108 లోనే ప్రసవం చేయగా అబ్బాయి జన్మించాడు. అనంతరం తల్లి బిడ్డలను ఏటూరునాగారం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందివ్వగానే సకాలంలో స్పందించి వచ్చి ప్రసవం చేసినందుకు సిబ్బందిని స్థానికులు అభినందించారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- వివిధ విభాగాలకు సంబంధించి 61 ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 6(జనంసాక్షి):** గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరార్థమై ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా ఇంజనీరింగ్18,హెల్త్, సానిటేషన్7,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 6,టౌన్ ప్లానింగ్29,నీటి సరఫరా1 మొత్తంగా 61 వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ, డి ఎఫ్ ఓ శంకర్ లింగం,సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**పెద్దవంగర అక్టోబర్ 06(జనం సాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు సోమవారం మండలంలో కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మరబోయిన ప్రదీప్, మాజీ వార్డు సభ్యుడు భూక్య కృష్ణ, ఠాగూర్ ముత్యం, రవి వారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నాను అని తెలిపారు. అలాగే ఆమె, నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ ఏకతాటిపై పనిచేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఎల్లయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మిగిలిన హామీలను నెరవేర్చడమే..

- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ శ్రీనివాస్



**ఏటూరునాగారం, అక్టోబర్ 06(జనంసాక్షి) :** మిగిలిపోయిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారంలో ఉన్నాం కాబట్టి తప్పకుండా అమలు చేసి తీరుతామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో మండల స్థాయి విస్తృత సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి శ్రీనివాస్ ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత నాయకులదేనని పేర్కొన్నారు. ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీ లుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్న కాంగ్రెస్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేసిందని, వారి చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చిటమట రఘు విమర్శించారు. బీఆర్ఎస్ గతంలో ఇచ్చిన మోసపూరిత హామీలను కూడా తామే నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఎన్నికల హామీని నిలబెట్టుకుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన ప్రశంసించారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, మాజీ జడ్పీటీసీ నామకరం చందు గాంధీ, ఎర్రబెల్లి మనోజ్ కుమార్ తదితర ముఖ్యులు పాల్గొన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగారం జడ్పీటిసి టికెట్ మా సామాజిక వర్గానికి ఇవ్వాలని వినతి

- నేతకాని రాష్ట్ర అధ్యక్షులు జాడి నరసన్న



**గంగారం అక్టోబర్ 6 (జనం సాక్షి) :** తమ సామాజిక వర్గానికి జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలని మంత్రి సీతక్కకు నేతకాని రాష్ట్ర అధ్యక్షులు జాడి నరసన్న నేతకాని వినతి పత్రం అందించారు. మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం గంగారం మండల జడ్పీటిసి కాంగ్రెస్ టికెట్ ను నేతకాని సామాజిక వర్గానికి కేటాయించాలని మంత్రి సీతక్కని నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి నర్సయ్య వారి ప్రతినిధులు అందరూ కోరారు. గంగారం మండలంలో నేతకాని జనాభా అధికంగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం అక్కడ జనరల్ రావడంతో తమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కు జడ్పీటిసి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని వారు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జనగం లక్ష్మణ్, రాజం నరసయ్య, గోగు సునీల్, గాంధర్ల కృష్ణ . రత్నం గోనే రామచంద్రరావు.తదితరులు పాల్గొన్నారు.

## దొంగల పార్టీ బిఆర్ఎస్

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి**

**చిట్యాల అక్టోబర్ 6 (జనంసాక్షి) :** దొంగ హామీలతో దోచుకున్న దొంగల పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు దోపిడీ చేసి, ఏడు లక్షల కోట్ల రూపాయలు దిగమింగి మళ్లీ ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ బాకీ ఉన్నదని మాయమాటలు చెబుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలలో తిరుగుతూ విష ప్రచారం చేయుచున్నారని తెలిపారు. మాయమాటలు చెప్పి స్థానిక సంస్థల్లో ఉనికిని కాపాడుకోవడానికి మీరు ఎన్ని చెప్పినా ఈ రాష్ట్ర ప్రజలు రానున్న మూడు సంవత్సరాల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అభివృద్ధి చేసేది మేమే అని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంఅని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలకల రాయకుమురు మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ,బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు చిలుముల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు దుంపల బుచ్చిరెడ్డి

**ఆత్మకూర్, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలంలోని మల్కపేట, కొత్తగట్టు గూడెప్పాడు ,తిరుమలగిరి, కటక్షపూర్ , హౌజుబుజుర్గ్, గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల సమావేశాల్లో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు దుంపల బుచ్చిరెడ్డి ఆత్మకూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా మేమే గెలుస్తామని ఎంపీటీసీ సర్పంచి జడ్పిటిసి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా కెసిఆర్ సంక్షేమ పథకాలు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంతురెడ్డి,6 గ్యారంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి గెలిచిన ప్రకాష్ రెడ్డి ఎక్కడ తట్టెడు మట్టిపొయ్యలేదని,మొన్న పోయిన బతుకమ్మ పండక్కి చీరలిస్తా మని ఎగ్గొట్టి నోళ్ళకు ఓటు ఎలా వేస్తామని గ్రామాల్లో ఆడబిడ్డలు మండి పడుతన్నారన్నారు, అందుకే అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని అంటున్నారన్నారు. ఈ సమావేశాల్లో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మండల సమన్వయకమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొళ్లబోయిన రవియాదవ్,సావురే రాజేశ్వరరావు మరియు ఆయా గ్రామాల

